అర్హులందరికీ రైతు రుణమాఫీ

కాల్వశ్రీరాంపూర్: హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణారావు

జ్యోతినగర్: ఎన్టీపీసీలో ట్రాక్టర్ నడుపుతున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

- ప్రతి కుటుంబానికి రూ. 2 లక్షల వరకు రుణమాఫీ వర్తింపు
- టోల్ ఫ్రీ నంబర్ 18005995459 ఏర్పాటు
- 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు తీసుకున్న రుణాలు, రెన్యువల్స్ మాఫీ
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, జూలై18: జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ వర్తించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో రైతు రుణ మాఫీపై బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులతో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి రైతు కుటుంబానికి రూ.2 రెండు లక్షల వరకు అసలు, వడ్డీ మాఫీ అవుతుందన్నారు. రేషన్ కార్డు రైతు రుణమాఫీ పథకం అమలుకు తప్పనిసరి కాదని, రైతు కుటుంబాన్ని గుర్తించేందుకు ఒక ప్రామాణికంగా మాత్రమే రేషన్ కార్డును వినియోగిస్తున్నామని స్పష్టం చేశారు.12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు తీసుకున్న రుణాలు, రెన్యువల్ చేసుకున్న రుణాలకు అసలు, వడ్డీ కలిపి రూ. 2 లక్షల వరకు ప్రతి రైతు కుటుంబానికి మాఫీ చేయనున్నట్లు చెప్పారు. జిల్లాలో ఫిర్యాదుల నమోదు కోసం ప్రత్యేకంగా జిల్లా కలెక్టరేట్‌లో టోల్ ఫ్రీ నంబర్ సైతం ఏర్పాటు చేశామని, రుణమాఫీ పథకంపై రైతులు తమ సందేహాలను 18005995459 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా నమోదు చేయాలని సూచించారు. అనంతరం కలెక్టరేట్‌లో రుణమాఫీ టోల్ ఫ్రీ నంబర్‌ను 18005995459ను అదనపు కలెక్టర్లు జీవీ శ్యామ్‌ప్రసాద్ లాల్, జే అరుణ శ్రీతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి, ఎల్‌డీఎం వెంకటేశ్, బ్యాంకర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీపై సమావేశం

సుల్తానాబాద్ రూరల్,జూలై 18: రాష్ట్ర ప్రభుత్వం రూ. లక్ష లోపు ఉన్న రైతులకు రుణమాఫీ-2024 నిధుల విడుదల కార్యక్రమంలో భాగంగా కాట్నపల్లిలోని రైతు వేదికలో గురువారం సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష హాజరయ్యారు. మంత్రులు, సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌ను వీక్షించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, విండో చైర్మన్లు మోహన్‌రావు, శ్రీనివాస్, నాయకులు ప్రకాశ్‌రావులతో పాటు ప్రజాప్రతినిధులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు, సంబంధిత అధికారులు, ఉన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే విజయ రమణరావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

మంథని డివిజన్‌లో..

మంథని/మంథని రూరల్/కమాన్‌పూర్/రామగిరి/ముత్తారం, జూలై 18: రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ ప్రక్రియను అమలు చేయగా మంథని డివిజన్‌లోని నాలుగు మండలాలకు చెందిన 6720 మంది రైతులకు రూ. లక్ష వరకు రుణమాఫీ వర్తించింది. ఈ మేరకు ఆయా క్లస్టర్ల పరిధిలోని వ్యవసాయాధికారులు రుణమాఫీ పొందిన రైతులకు సంబంధించిన సమాచారాన్ని చేర వేశారు. రైతు రుణమాఫీ పొందిన రైతులకు మంథని మండలం గుంజపడుగు, కమాన్‌పూర్ మండలం గుండారం , రామగిరి మండలం రత్నాపూర్, ముత్తారంలోని రైతు వేదికల్లో ఏఈవో లు మోహన్, ప్రమోద్‌కుమార్, శ్రీకాంత్‌లతో పాటు ఏఈవో శివ, మురళీ, సురేందర్ ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

జిల్లాలో సంబురాలు

పెద్దపల్లి రూరల్/సుల్తానాబాద్/ ఓదెల/ కాల్వశ్రీరాంపూర్/ ధర్మారం/ఫర్టిలైజర్ సిటీ, జూలై 18: రైతు రుణ మాఫీపై జిల్లా అంతటా రైతులు సంబురాలు చేసు కున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యే విజయరమణారావుల ఫొటోలకు పాలాభిషేకం చేశారు.

రైతు బాంధవుడు సీఎం రేవంత్‌రెడ్డి

కాల్వశ్రీరాంపూర్, జూలై18: రైతులకు ఏక కాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేసి, రైతుల పాలిట సీఎం రేవంత్‌రెడ్డి దేవుడయ్యాడని ఎమ్మెల్యే విజయరమణారావు పేర్కొన్నారు. రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా కాల్వశ్రీరాంపూర్ సీతారామస్వామి ఆలయంలో రాష్ట్ర అర్చక సంఘం అధ్యక్షుడు నిట్టూరి సతీశ్ శర్మ ఆధ్వర్యంలో గురువారం ఆయుష్య హోమం చేశారు. హోమంలో ఎమ్మెల్యే విజయరమణారావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం

జ్యోతినగర్, జూలై 18: సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. రుణమాఫీ నిధుల విడుదల సందర్భంగా సీఎం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌ను తిలకించేందుకు ఎన్టీపీసీ మేడిపల్లి రైతువేదికలో రామగుండం మండల వ్యవసాధికారులు, ప్రత్యక్ష ప్రసారం వీక్షించారు.రుణమాఫీ సంబురాల్లో భాగంగా ఎన్టీపీసీలో ట్రాక్టర్లతో చేపట్టిన ర్యాలీని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ ప్రారంభించారు. ఎఫ్‌సీఐ క్రాస్ రోడ్ నుంచి మేడిపల్లి సెంటర్ వరకు ట్రాక్టర్ నడిపారు.

డీఎస్సీ ప్రశాంతం

పెద్దపల్లి కమాన్, జూలై 18: ఉపాధ్యాయ నియామకాల కోసం నిర్వహిస్తున్న డీఎస్సీ-2024 పరీక్ష మొదటి రోజు గురువారం ప్రశాంతంగా జరిగింది. రామగిరి మండలం సెంటినరీకాలనీలోని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల, పెద్దపల్లి మండలం పెద్దబొంకూర్‌లోని మథర్‌థెరిస్సా ఇంజినీరింగ్ కాలేజీ, పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ట్రినిటీ ఇంజినీరింగ్ కళాశాలలో కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటి రోజు పరీక్షకు 275 మంది హాజరు కావాల్సి ఉండగా, 73 మంది గైర్హాజరైనట్లు డీఈవో మాధవి పేర్కొన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో డిపార్ట్ మెంట్ పరంగా ఒక సెంటర్ లెవల్ అబ్జర్వర్, ఒక ఏఎన్ఎంను నియమించగా, పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

అవగాహన

పెద్దపల్లి, జూలై18: వర్షాకాలం దృష్ట్యా విద్యుత్ ప్రమాదాలు... జాగ్రత్తలపై పెద్దపల్లి విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు ఎస్ఈ బొంకూరి సుదర్శన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సరఫరా వైర్లను ఎట్టి పరిస్థితుల్లో దండెం, రేకులకు తగలకుండా చూసుకోవాలన్నారు. గృహాలలోని నాణ్యమైన వైరింగ్ లేకపోవడం, నాసిరకం విద్యుత్ పరికరాలు వాడటం, స్విచ్ బోర్డు/మోటార్ స్టార్టర్ల దగ్గర భద్రత ప్రమాణాలు పాటించక పోవడం వలన విద్యుత్ ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని తెలిపారు.

క్రీడాకారుడికి సన్మానం

జూలపల్లి, జూలై 18 : పెద్దాపూర్ గ్రామానికి చెందిన జాతీయస్థాయి అండర్-14 క్రికెట్ క్రీడాకరుడు దాసరి దీపక్‌ను గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర నేత నల్ల మనోహర్ రెడ్డి సన్మానించారు. ఇటీవల నేపాల్‌లో నిర్వహించిన జాతీయస్థాయి టోర్నమెంట్ క్రికెట్ పోటీల్లో దీపక్ ఆల్ రౌండర్ ప్రతిభ కనబర్చాడు. ఇక్కడ నాయకులు మద్దెల నరేశ్, గడ్డమీద శ్రీనివాస్, బొజ్జ మల్లయ్య, దాడి నాగరాజు, సీపెల్లి కొమురయ్య, మామిడి పెల్లి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నాటిన మొక్కలను రక్షించాలి

పెద్దపల్లి, జూలై18: వన మహోత్సవంలో భాగంగా నాటిన మొక్కలను రక్షించాలని పెద్దపల్లి బల్దియా చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో 21వ వార్డు శాంతినగర్‌లో ఇంటింటికీ పూల, పండ్ల మొక్కల పంపిణీ చేశారు. వార్డు ఆఫీసర్ అనిల్ కుమార్, నర్సరీ ఇన్‌చార్జ్ సదా నందం, మెప్మా ఆర్పీ అజ్మీత, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

OLD AGE HOME

★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325763-All

CHANGE OF DATE OF BIRTH

★I, YELLALA BHARATHI MOTHER of No. 16122727H, Rank: NK, Name: YELLALA KIRAN KUMAR, R/o. H.No.4-64/6/3, Village: Porandla, Mandal: Thimmapur, Dist: Karimnagar, State: Telangana, Pin:505469, My Correct Date of Birth is 01/01/1974 but not 08/06/1974 vide affidavit dated 18/07/2024, Henceforth My Date of Birth is 01/01/1974 for all Purposes.
NTK-0000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571

రైతులు లేక వేదికలు వెల వెల..

జూలపల్లి : తేలుకుంట రైతు వేదికలో ఖాళీగా ఉన్న కుర్చీలు

ఓదెల, జూలై 18: కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల రూ. లక్ష రుణ మాఫీ చేస్తూ గురువారం రైతు వేదికల్లో సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరేషన్ ద్వారా మాట్లాడుతుండగా ఓదెల రైతు వేదికలో రైతులు హాజరు కాక వెల వెల బోయింది. ఒకరిద్దరు మినహా రైతులు ఎవరు ఈ సమావేశానికి రాలేదు. ఇక్కడ ఏఓ రాంబాబు, పొత్కపల్లి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి, మాజీ వైస్ఎంపీపీ పిట్టల రవికుమార్, నాయకులు పడాల రాజు, పచ్చిమట్ల శ్రీనివాస్‌గౌడ్, శంకర్, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

జూలపల్లి, జూలై 18 : తేలుకుంటలోని రైతు వేదిక రైతులు లేక వెలవెలబోయింది. పంట రుణాల మాఫీ రైతులతో సంబరాలు చేయడానికి మం డలంలోని రైతులను ఆహ్వానించిన ఆశించిన స్థాయిలో వారు ఆసక్తి చూప లేదు. మండలంలో మూడు రైతు వేదికలున్నాయి. మండలస్థాయిలో సదస్సు నిర్వహించడానికి తేలుకుంట రైతు వేదిక ఎంపిక చేశారు. ఇక్కడి రైతు వేదిక భవనంలో ఖాళీ కుర్చీలే దర్శమిచ్చాయి. దీని కోసం వ్యవసాయ శాఖ అధికారులు రెండు రోజుల నుంచి కసరత్తు చేసి రైతులకు సమాచారం ఇచ్చిన 'రైతు నేస్తం రైతు రుణ మాఫీ-2024 నిధుల విడుదల కార్యక్రమం' అబాసులు పాలైంది.

నేడు జిల్లాలో ఐదుగురు మంత్రుల పర్యటన

పెద్దపల్లి, జూలై18(నమస్తే తెలంగాణ)/ఓదెల/కాల్వశ్రీరాంపూర్: జిల్లాలో శుక్రవారం ఐదుగురు మంత్రుల బృందం పర్యటించనుంది. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవెన్యూ శాఖ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభం చేయనున్నారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు హైదరాబాద్ బేగంపేట విమానాశ్రం నుంచి హెలికాప్టర్లలో బయలు దేరి 9 గంటలకు ఓదెల మండలం కొలనూర్ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకోనున్నారు. అదే గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఓదెల - కొలనూరు మధ్య నిర్మించిన రోడ్డును మంత్రులు ప్రారంభిస్తారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన కాల్వ శ్రీరాంపూర్ మండలం పెద్దరాత్‌పల్లి చేరుకొని, అక్కడ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం రెడ్డి గార్డెన్స్‌లో ఆయిల్ పామ్ రైతులతో మంత్రుల బృందం భేటీ కానుంది. పెద్దరాతిపల్లి నుంచి కొలనూర్‌కు రోడ్డు మార్గాన 11.30 గంటలకు కొలనూర్ హెలిప్యాడ్ వద్దకు చేరుకోని, అక్కడ నుంచి హెలికాప్టర్‌లో కరీంనగర్‌కు వెళ్లనున్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు వీ కన్వెన్షన్ హాల్‌లో రైతు బరోసా కార్యక్రమంలో పాల్గొని, సాయంత్రం 4. 30 గంటలకు హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్‌కు బయలుదేరనున్నారు.

ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, సీపీ

కొలనూర్‌లో ప్రభుత్వ దవాఖాన ప్రారంభోత్సవానికి పలువురు మంత్రులు రానుండడంతో ఏర్పాట్లను కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం సీపీ శ్రీనివాస్, డీసీపీ చేతన కలిసి పరిశీలించారు. ఏర్పాట్లపై కలెక్టర్ అధికారులతో సమీక్ష జరిపారు. ఎమ్మెల్యే విజయరమణారావు, అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ, డీఎంహెచ్‌వో ప్రమోద్‌కుమార్, పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, పలువురు సీఐలు, ఎస్ఐలు, వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. మంత్రులు హెలికాప్టర్‌లో రానుండడంతో కొలనూర్ రైతు వేదిక వద్ద హెలిపాడ్ నిర్మిస్తున్నారు. కాల్వశ్రీరాంపూర్ మండలం పెద్దరాత్‌పల్లి లో తిరుమల ఆయిల్‌కెమ్ కంపెనీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయిల్ పాం ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి మంత్రులు రానున్నారు. ఫ్యాక్టరీ ప్రారంభం అనంతరం మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో సమావేశం ఉంటుందని ఎమ్మెల్యే వివరించారు. మంత్రుల పర్యటన విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలను ఆదేశించారు. ఇక్కడ మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, మండల శాఖ అధ్యక్షుడు గాజనవేన సదయ్య, నాయకులు చేతి ధర్మయ్య, తదితరులు ఉన్నారు.

వీధి కుక్కలను అదుపు చేయాలి

కోల్‌సిటీ, జూలై 18ః రామగుండం నియోజక వర్గంలో వీధి కుక్కలను అదుపు చేయాలని న్యూ ఇండియా పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు అశోక్ వేముల డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం స్థానిక లక్ష్మీ నగర్‌లో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన ముఖ్యతిథిగా పాల్గొని మాట్లాడారు. కొద్ది రోజులుగా రామగుండం కార్పొరేషన్ లో వీధి కుక్కలు వింత వ్యాధులతో చిన్నారులు, మహిళలు, వృద్ధులపై దాడులు చేస్తుంటే ప్రజాప్రతినిధులకు కనీసం చీమ కూడా కుట్టినట్లు లేకపోవడం విచారకరమన్నారు. పిల్లలు, మహిళలు రోడ్లపైకి రాలేని పరిస్థితి నెలకొందనీ, ఇటీవల కాలంగా కార్పొరేషన్ లో వేలాది సంఖ్యలో కుక్కలు రోడ్లపైకి వచ్చి వాహనదారుల వెంట పడుతూ ప్రమాదాలకు గురి చేస్తున్నాయని పేర్కొన్నారు. కుక్కల బెడద ప్రజలకు ప్రాణసంకటంగా మారిన ప్పటికీ నివారణ చర్యలు చేపట్టకపోవడం విచారకరమన్నారు. అటు వర్షా కాలంలో సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు దోమలను నివారించలేని అధికార యంత్రాంగం ఉన్నట్టా లేనట్టా అని ప్రశ్నించారు. రామగుండం కార్పొరేషన్‌లో వీధి కుక్కలతో ప్రజలు భయాందోళన చెందుతున్నారనీ, ఇప్పటికైనా పాలకులు, అధికారులు దృష్టి సారించి కుక్కల బెడద తప్పించాలని డిమాండ్ చేశారు.

ప్రకటన

ఇందుమూలముగ సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగ, శ్రీ ERRAM SUMALATHA, W/o. RAVINDER, Age 37, Occ: House wife, H.No. 17-3-322/4, Dwaraka Nagar, Godavarikhani, Ramagundam, Peddapalli. All that premises of the AC Sheets Roofed House in Gramakantam bearing H.No. 6-66/20C, admeasuring an extent of 242.00 Sq.yards, eq to 202.55 Sq.Meters out of which the plinth Area of AC sheets Roofed House is 100.00 Sq.feets, situated at Subashnagar Locality of Peddampet village H/o Raidandi Revenue village Gramapanchayath Peddampet M. Anthergaon, D. Peddapalli, లో కల ఈ హద్దులు.

తూర్పు : Existing wide Road
పడమర : Open place of Kolipaka Mahender Reddy
ఉత్తరం : Under construction House of Gollapalli Chandraiah
దక్షిణం : H.No. 6-66/20B of P. Sammaiah

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్సయింట్ మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ గోదావరిఖని వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (5) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్, ఇ.నెం.3-7-852/1,వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

రాజ్ భవన్ ముట్టడికి వెళ్లిన ఏఐటీయూసీ నేతల అరెస్ట్

గోదావరిఖని, జూలై 18: తెలంగాణలోని నూతన బొగ్గు గనులను వేలం వేయకుండా సింగరేణికి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ, ఏఐటీయూసీ పిలుపు మేరకు గురువారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యలో హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ ముట్టడికి వెళ్లి డిమాండ్ల వినతిపత్రాన్ని గవర్నర్‌కు ఇవ్వడానికి వెళ్తున్న క్రమంలో హైదరాబాద్ పోలీసులు ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్యతో పాటు పలువురు నాయకులను హైదరాబాద్‌లో అక్రమంగా అరెస్ట్ చేశారని, ఈ అరెస్టులను ఏఐటీయూసీ నేత సీతారామయ్య ఖండించారు. అరెస్టులకు భయపడేది లేదని, మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఇప్పటికైనా బొగ్గు గనుల వేలాన్ని విరమింప చేసుకోవాలన్నారు. తెలంగాణ బొగ్గు గనులను సింగరేణికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోశం, సహాయకార్యదర్శి రంగు శ్రీనివాస్, నాయకులు మిట్ట శంకర్, ఎంఏ గౌస్, బలుసు రవి, దొంత సాయన్న, ఏవీఎస్ ప్రకాశ్, పుల్లూరి రాంచందర్, తదితరులో పాటు దాదాపు 200మంది ఉన్నారు. వీరిని పోలీసులు ఠాణాలకు తరలించారు.

చర్యలు తీసుకోవాలి

ఆర్జీ-3లోని ఓసీపీ 2లో బుధవారం జరిగిన ప్రమాదంలో కార్మికుల మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబాలకు తగు న్యాయం చేయాలని ఏఐటీయూసీ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధానకార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన ఓసీపీ 2లో జరిగిన ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. అనంతరం సింగరేణి ఏరియా దవాఖానలో బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఇక్కడ ఏఐటీయూసీ ఉప ప్రధానకార్యదర్శిలు వైవి రావు, మడ్డి ఎల్లాగౌడ్, నాయకులు జూపాక రాంచందర్, సాంబశివరావు, మాదన మహేశ్, పర్లపల్లి రామస్వామి, నాగేంద్రకుమార్, గుర్రం ప్రభుదాస్, ఏలేశ్వరం సత్యారాయణ, బండి మల్లేశ్, తాని రాజబాబు, బిట్టు వెంకటేశ్వర్లు, దాసరి శ్రీనివాస్, దేవేందర్‌రెడ్డి, చేరాలు, రమేశ్‌గౌడ్, శ్రావణ్‌కుమార్ ఉన్నారు.

చెడు అలవాట్లతో భవిష్యత్ నాశనం చేసుకోవద్దు

ఫర్టిలైజర్‌సిటీ, జూలై 18: విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలై భవిష్యత్ నాశనం చేసుకొవద్దని గోదావరిఖని ఏసీపీ ఎం రమేశ్ సూచించారు. గంజాయి, మత్త పదార్థాలతో కలిగే అనర్థాలపై పట్టణంలోని కాకతీయ జూనియర్ కళాశాలలో చేపట్టిన యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమానికి ఏసీపీ హాజరై మాట్లాడారు. గంజాయి, మాదక ద్రవ్యాలకు, సిగరేట్, గుట్కా, ఆల్కహాల్ లాంటి చెడు అలవాట్లకు ఆకర్షతులు కావద్దన్నారు. చదువుపై విద్యార్థులు దృష్టిసారించి ఉన్నత లక్ష్యాలను పెట్టుకోని జీవితంతో ఉన్నత స్థానంకు ఎదుగాలని సూచించారు. కాలనీల్లో ఎక్కడ గంజాయి అమ్మినా, పీల్చిన తమ దృష్టికి తేవాలని, గంజాయి మహ మ్మారి నిర్మూలనలో అందరు తమ వంతుగా కృషి చేయాలన్నారు. గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేరారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

యైటింక్లయిన్‌కాలనీ, జూలై 18: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని గోదావరిఖని టూటౌన్ సీఐ ప్రసాద్ రావు అన్నారు. పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డ్రగ్స్ వినియోగం, ప్రాణాంతకం అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి విద్యాబుద్ధులు అందిస్తున్నారని గుర్తు చేశారు. అలాంటి వారి ఆశయాలకు అనుగుణంగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. నిత్యం విజ్ఞానాన్ని పెంపొందించుకునే దిశగా మంచి స్నేహాలను పెంచుకుని లక్ష్యం దిశగా ముందుకు సాగాలన్నారు. గంజాయి, మత్తుపదార్థాల దరికి చేరకుండా ఉండాలని సూచించారు. చెడు స్నేహాలు, వ్యవసనాల వల్ల జీవితం అంధకారమవుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహిళల భద్రతకే షీటీమ్

అంతర్గాం, జూలై 18: మహిళల భద్రత కోసమే షీ టీమ్స్ ఏర్పాటు చేసినట్లు షీ టీమ్ ఇన్‌చార్జి రాజేంద్రప్రసాద్ అన్నారు. అంతర్గాం మండలం జడ్పీ హైస్కూల్లో షీ టీమ్‌పై విద్యార్థినీనులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంతో ఆయన అవగాహన కల్పించారు. మహిళల రక్షణ కోసమే ప్రతీ రోజు షీ టీమ్ బష్టాండ్, ప్రధానచౌరస్తా, జనసమీకరణ ప్రాంతాల్లో కళాశాలల వద్ద షీ టీమ్ నిరంతరం గస్తీ ఉంటుందన్నారు ఇక్కడ షీటీమ్ సిబ్బంది స్నేహలత, సురేశ్, విద్యార్థినీలు ఉన్నారు.

గౌరెడ్డిపేటలో ఐసీడీఎస్ అధికారులు

- అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీలు
- కుల్లిన కోడిగుడ్ల ఘటనపై విచారణ

పెద్దపల్లి రూరల్, జూలై 18: గౌరెడ్డిపేట అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ అధికారులు తనిఖీలు చేశారు. బాలింత అయిన తన కోడలుకు సెంటర్ నిర్వాహకులు కుల్లిన కోడిగుడ్లు ఇచ్చారని మండిపడుతూ గ్రామంలో ఓ వ్యక్తి నిరసన తెలుపడం, సామాజిక మాధ్యమాల్లో వీడియోలు, పలు పత్రికల్లో కథనాలు రావడంతో అధికారులు స్పందించారు. ఉదయాన్నే కేంద్రానికి చేరుకొని విచారణ చేపట్టారు. అనంతరం బాధితురాలు కొమిర రమ్య ఇంటికి వెళ్లి వివరాలు సేకరించారు. కోడిగుడ్ల నాణ్యత బాగానే ఉందని, అయితే పదిరోజుల కింద తీసుకువచ్చిన కోడిగుడ్లను సందుగు లాంటి డబ్బాలో భద్రపరుచడం వల్లే అందులో రెండు గుడ్లు చెడిపోయినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. అయితే చెడిపోయిన గుడ్లను బయటపడేసేందుకు తన మామ మొండయ్య వెళ్తుంటే కొందరు కావాలనే రెచ్చగొట్టి వీడియోలు వైరల్ చేసి బద్నాం చేశారని రమ్య వాపోయింది. విచారణలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పుష్పవతి, ప్రేమలత, అంగన్‌వాడీ టీచర్ శకుంతల ఉన్నారు.

ఇసుక తరలించవద్దు

సుల్తానాబాద్, జూలై 18 ః రాత్రి వేళల్లో ఇసుక తరలిస్తే ట్రాక్టర్లను సీజ్ చేస్తామని యాజమానులను తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, ఎస్సై శ్రావన్‌కుమార్ హెచ్చరించారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఇసుక ట్రాక్టర్ యాజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలోని మానేరు వాగు నుంచి ఇంటి అవసరాలకు ట్రాక్టర్ల ద్వారా ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఇసుక తరలించుకోవచ్చుననీ అన్నారు. సాయంత్రం 6 నుంచి, ఉదయం 6 గంటల మధ్య ఇసుక రవాణాను నిషేదిస్తున్నామని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా రాత్రి వేళల్లో ఇసుక తరలిస్తే, చట్ట పరమైన చర్యలతో పాటు, ట్రాక్టర్లను సీజ్ చేస్తామన్నారు. ఈ విషయంలో ఏవరీకి ఎలాంటి మినహాయింపు లేదనీ హెచ్చరించారు. సమావేశంలో ట్రాక్టర్ యాజమానులు మూల సత్యం తదితరులున్నారు.

కార్యదర్శులకు స్థానం చలనం

జూలపల్లి, జూలై 18 : నాలుగేండ్లు దాటి విధులు నిర